RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 52 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 15 గురువారం,మే,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ధాన్యం కొనుగోలు సమస్యలను పరిష్కరించేంచాలి

• టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



ఇబ్రహీంపట్నం, మే 14 ( నగరనిజం ) : ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఏర్పడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తొర్రూరు, గౌరెల్లి, రావిరాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. రైతులకు ప్రోత్సాహకంగా సన్నవడ్లకు ప్రతి టన్నుకు రూ.500 భోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో సమావేశమై రైస్ మిల్లర్ల యాజమాన్యంతో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శంభజి మహారాజ్ జయంతి





(నగర నిజం) సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభజి భోస్లే జయంతి సందర్భంగా బుధవారం ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా శంభజి భోస్లే చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజా కార్యక్రమం నిర్వహించి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ శివాజీ మరణం తరువాత తుపాన్ వేగంతో మొగలాయి పాలకులను గడగడలాడించిన యోధుడు,తన చర్మాన్ని ఒలిచిన,కను గుడ్లు పికేసిన,నాలుక కోసిన కూడా మరణంలో తన ధర్మాన్ని వీడని వీరుడని,అందరూ శంబాజి మహారాజ్ ను ఆదర్శంగా తీసుకుని నిరంతరం హిందు ధర్మం కోసం పాటుపడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు,పిల్లలు,పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

• సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



ఇబ్రహీంపట్నం, మే 14 ( నగరనిజం ) : మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని పారిశ్రామిక ప్రాంతంలో మెహక్ ఇంటర్నేషనల్ కంపెనీ వైట్ గోల్డ్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా చట్టాలను తీసుకొస్తున్నారని అన్నారు. 135 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న ఫలితంగా ఎనిమిది గంటల పని దినాలను 12 గంటలకు పెంచారని, వలస కార్మికుల శ్రమను కంపెనీ యాజమాన్యాలు దోచుకుంటున్నారని, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో సంపద సూచించేది కార్మికులేనని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సంఘాలు బ్యాంకు ఫెడరేషన్లు అందరూ ఏకమై దేశవ్యాప్త సమ్మెను చేస్తున్నారని అన్నారు. సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ, మంచాల మండల కన్వీనర్ కృష్ణ, నాయకులు ఎర్పుల వీరేషం, కంపెనీ కార్మికులు శాంతమ్మ, పద్మ, బాలమణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎస్‌సి ఫలితాల్లో పల్లవి ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



మొయినాబాద్,14(నగర నిజం): విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై విద్యా యజమాన్యంపై ఉందని ఇంటర్నేషనల్ పల్లవి పాఠశాల ప్రిన్సిపాల్ హేమ మాడభూషి పేర్కొన్నారు. బుధవారము మండల మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ సమీపంలో గల పల్లవి ఇంటర్నేషనల్ పాఠశాలలు బిఎస్సి ఫలితాల సందర్భముగా పాఠశాల యజమాన్యం ఎమ్మెల్సీ పాఠశాల చైర్మన్ మల్కా కొమురయ్య ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందిస్తూ సన్మానించారు ఆమె మాట్లాడుతూ ఇంటర్నేషనల్ పల్లవి పాఠశాలలో 100% ఉత్తీర్ణత 85 4% అత్యుత్తమ సంఘటన సాధించడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు గర్వపడేలా ఫలితాలు సాధించాలని తెలిపారు 2024.. 25 విద్యా సంవత్సరం బిఎస్సి బోర్డు ఫలితాల్లో అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు ఈ బ్యాచ్ పాఠశాల మొట్టమొదటి గ్రేడ్ 12 బ్యాచ్ కావడంతో యజమాన్యం విద్యార్థులను వారి తల్లిదండ్రులకు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు ఈ ఫలితాలు పాఠశాలకు గర్వకారణమని అన్నారు 12 వ తరగతి టాపర్లలో స్నేహ కుమారి 96% టీజర్ సోమాని 90% పగవి రెడ్డి 94% సాధించడం గర్వకారమన్నారు పదవ తరగతిలో టాపర్గా రాపు రిషి 98 శాతం కీర్తికుప్ప 97% గౌరీ కుమారి 97% సాధించారని సూచించారు విద్యార్థుల పట్టుదల కృషి క్రమశిక్షణను హామీ అభినందించారు ఉపాధ్యాయులకు కృషితో పాటు విద్యాసంస్థల సహకారం తల్లిదండ్రుల కృషి విద్యార్థులకు మంచి ఫలితాలను అందించిందని పేర్కొన్నారు ఈ విజయోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శంషాబాద్ నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ గౌడ్

• శ్రీకాంత్ గౌడ్ బాధ్యతలు అప్పగించిన మాజీ ఏసీపీ శ్రీనివాసరావు
• నూతన ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అభినందనలు తెలిపిన సీఐ బాలరాజు





రాజేంద్రనగర్, మే 14(నగరనిజం ప్రతినిధి): శంషాబాద్ నూతన ఏసీపీగా శ్రీకాంత్ గౌడ్ బుధవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. శంషాబాద్ లో ప్రస్తుతం ఏసీపీగా పని చేస్తున్న శ్రీనివాసరావు అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పై సైబరాబాద్ కు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో రాచకొండ ఎస్ఓటి లో ఏసీపీగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీకాంత్ గౌడ్ ను శంషాబాద్ ఏసీపీగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం నాడు శ్రీకాంత్ గౌడ్ శంషాబాద్ నూతన ఏసీపీ గా శ్రీనివాసరావు నుండి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ ఆర్ జి ఐ ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు, ఎస్సై శ్రీధర్ తదితర సిబ్బంది నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## గూగులోతు.చావలి కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: మే 14, ( నగరం నిజం ప్రతినిధి ):ఖమ్మం రూరల్ మండల పరిధి లోని జాన్బాద్ తండా కి చెందిన గూగులోతు.చావలి(60) ఇటీవల గుండెపోటు కు గురై మృతి చెందిన విషయం జాన్బాద్ తండా మాజీ సర్పంచ్ మాలోత్.భోజ్య నాయక్ ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా అర క్వింటా బియ్యాన్ని అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ మరియు ఖమ్మం రూరల్ మండల నాయకులు కళ్ళెం.శేష్ రెడ్డి, మాలోత్.రావోజీ,కోటేష్,దుడియా,రామ్మూర్తి, సుఖ్య,గాంధీ,రాములు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎస్ జిల్లా నిర్మాణం కోసం విస్తృతంగా కృషి చేద్దాం

• తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ వి.బాబు



ఖమ్మం: మే 14, (నగరనిజంప్రతినిధి): తెలంగాణ జన సమితి ఖమ్మంజిల్లా కమిటీ సమావేశం మయూరి సెంటర్ లో నిర్వహించడం జరిగింది .ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్ వి.బాబు మాట్లాడుతూ తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం రెడ్డి నాయకత్వంలో పార్టీ అభివృద్ధి కోసం త్వరలో పూర్తిస్థాయి కమిటీ వేసి పార్టీ నిర్మాణం కోసం కార్యకర్తలు అందరూ విస్తృతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు . అలాగే సింధూర ఆపరేషన్ , దేశంలో కగార్ ఆపరేషన్ యుద్ధం చేస్తున్నారు . సింధూర ఆపరేషన్ పేరుతోటి దేశ రక్షణ కోసం చేస్తున్న యుద్ధం పరిష్కారం కావాలని అన్నారు . కగార్ ఆపరేషన్ ఆపేసి మావోయిస్టుల తోటి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు . పాకిస్తాన్ యుద్ధంలో మరణించిన మురళి నాయక్ కు సంతాపం తెలియజేశారు . వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జంగిపల్లి రవి ఎల్ నరసింహారావు వి మోహన్ బి.రాజేందర్ బి.నాగేశ్వరరావు వై.నాగేశ్వరరావు డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## ఖమ్మంలో పిడమర్తి రవి జన్మదిన వేడుకలు నిర్వహించిన నేతలు

• కేకు కట్ చేసిన దండోరా నేత కొరిపల్లి శ్రీనివాస్





ఖమ్మం: మే 14, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం నగర పరిది రేవతి సెంటర్లో మాదిగ ఉపకుల సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ పిడిమర్తి రవి జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇటికాల లత మాదిగ , జేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జిల్లా విజయకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ పెరమర్తి రవి జన్మదిన వేడుకలో ముఖ్య అతిథిగా డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పాల్గొని కేక్ కట్ చేసిన అనంతరం రావికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు . పిడమర్తి రవి మాదిగ ఏబిసిడి వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలు చేసిన నాయకుడని ఉద్యమ కేసుల్లో ఉండి జైలు జీవితాలు గడిపిన ఉద్యమ చరిత్ర రవికుందన్నారు ఏబిసిడి సాధించేవరకు 30 ఏళ్లు పోరాడిన చరిత్ర అయిందన్నారు . తెలంగాణ ఉద్యమంలో ఓయూ విద్యార్థినేతగా అనేక పోరాటాలు చేసిన ఘనత ఆయనది అన్నారు . మచ్చలేని నిస్వార్థ నాయకుడగా ఉన్నారని చెప్పారు . ఈ కార్యక్రమంలో ఇటుకల లత విజయకుమార్ జంగం వెంకయ్య కుక్కల కృష్ణ సంగమ్మ లక్ష్మిసురేషు పుల్లూరు శ్రీను బిక్షం ముత్తయ్య రాములు కళావతి పాప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- శంషాబాద్ మండల కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- 53 మంది లబ్ధిదారులకు 53.6 లక్షల చెక్కులు పంపిణీ





రాజేంద్రనగర్, మే 14(నగరనిజం ప్రతినిధి):ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిరుపేద ప్రజలకు గొప్ప వరం లాంటిదని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. అర్హులైన నిరుపేదలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలం లోని మొత్తం 53 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..... ఆర్థిక స్తోమత లేని నిరుపేద ప్రజలకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక గొప్ప వరం లాంటిది అన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని చెప్పారు. పేదింటి ఆడపడుచులకు అండగా నిలవాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అర్హులైన నిరుపేద ప్రజలందరూ కళ్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. దశలవారీగా లబ్ధిదారులందరికీ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్, శంషాబాద్ ఎంపీడీవో , మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, పార్టీ సీనియర్ నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అనే గౌని శ్రీకాంత్ గౌడ్, బొమ్మ దవణాకర్ గౌడ్ అలియాస్ రవి గౌడ్ తో పాటు శంషాబాద్ మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# నాదర్గుల్‌లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పది, పన్నెండు తరగతుల పలితాలలో తమ సత్తాను చాటుకున్నారు విద్యార్థుల అవిశ్రాంత కృషి,




బడంగ్పేట్ మే 14 (నగర నిజం)ఉపాధ్యాయుల నరంతర అండదండలు విద్యార్థులను ఉన్నత శిఖరాలపై నెలబెట్టాయి. 2024-25 సంవత్సరం 10 వ తరగతి ఫలితాలలో 99.2% మార్కులతో షారోన్. సమన్విత మొదటి స్థానంలో నిలవగా, 98.8 % మార్కులతో అన్లిక చతుర్వేది ద్వితీయ స్థానంలో, 98.6% మార్కులతో అక్షర పాము, శ్రీపాద నిలమాధవ్ , శశాంక్ సింఘాల్ తృతీయ స్థానంలో నిలిచారు. మొత్తం 235 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కాగా 100% ఉత్తీర్ణతను సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వించదగ్గ ఫలితాలతో వారి ప్రతిభను చాటుకున్నారు. గణితంలో - 1, సామాన్య శాస్త్రంలో - 2, ఆంగ్లం లో- 5, సంస్కృతంలో 2, కంప్యూటరు లో 24 చొప్పున 100 మార్కులను సాధించి విజయ కేతనం ఎగుర వేసింది. 90% మార్కుల పైన 83 మంది, 80% పైన 158 మంది, 70% పైన 205 మంది 60% పైన 235 మంది నిలిచారు.అంతే కాకుండా 2%అం% ఇంటర్ ఫలితాలు కూడా అంతే ఆసక్తి కరంగా మారాయి. మొత్తం ఈ పరీక్షలకు 32 మంది హాజరుకాగా 100% ఉత్తీర్ణతను సాదించడం గర్వకారణం. 80% పైన 9 మంది, 70% పైన 18 మంది, 60% పైన 32 మంది విద్యార్థులు సాధించి ఎప్పటిలాగానే వార్తల్లో నిలిచింది. డి. పి. ఎస్. నాదర్గుల్. నాదరులకు ఇంటర్ ఫలితాలు ఇదే మొదటి సంవత్సరం కావడం గమనార్హం. సైన్స" విభాగంలో 89.2% మార్కులతో పట్టాపు. సాయి అక్షయ మొదటి స్థానంలోనూ, 88.2% మార్కులతో అనుభవ్ ఆనంద్ ద్వితీయ స్థానంలోనూ, 84.8% మార్కులతో కొట్టం ఋత్విక్ రెడ్డి తృతీయ స్థానంలోనూ నిలిచారు. కామర్స" విభాగంలో 82% మార్కులతో శ్రేయ రాజ్ షైన్ మొదటి స్థానంలో, 75-4% మార్కులతో కకుమాని కీర్తన ద్వితీయ స్థానంలోనూ, 74% మార్కులతో యారం మహేంద్ర రెడ్డి తృతీయ స్థానంలో నిలిచారని చెప్పడానికి ఎంతగానో ఆనందంగా ఉందని పాఠశాల ప్రధానాచార్యులు క్రమతి. అనుపమ సక్సేనా తన మాటలలో వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులందరు తమ విద్యార్థులకు హార్థిక శుబాకాంక్షలను తెలిపి, వారి బంగారు భవితకు ఇదొక పునాది అని ఉద్భోదించారు.సి. బి. ఎస్. ఇ ఉత్తమ ఫలితాలకు మన గౌరవనీయులైన ప్రధాని నరేంద్ర మోడి గారు విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

- బైక్ అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ప్రమాదం
- ముగ్గురికి తీవ్ర గాయాలు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అజయ్ అనే బాలుడు మృతి
- శంషాబాద్ పరిధి లోని కొత్వాల్ గూడ వద్ద ఘటన







రాజేంద్రనగర్, మే 14(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బైక్ అదుపు తప్పి పల్టీ కొట్టడంతో బైక్ పై వెళుతున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో 13 ఏళ్ల అజయ్ అనే బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం నాడు మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులతో పాటు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసుల కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన నరేందర్ (16), అజయ్ (13), వినయ్ (18) అనే ముగ్గురు యువకులు పనిమీద నవంబర్ 3వ తేదీన బైక్ ( టీఎస్ 07, ఈఎస్ 8140) పై శంషాబాద్ వైపు బయలుదేరారు. అయితే కొద్ది దూరం రాగానే రోడ్డు పూర్తిగా గుంతల మయం కావడంతో బైక్ అదుపు తప్పి గోతిలో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వారిని వెంటనే హైదరాబాదు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అజయ్ (13) కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం నాడు మృతి చెందాడు. అజయ్ ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

- **మృతుడి కుటుంబాలకు 10 ఆర్థిక సాయం అందజేసిన నేతలు**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన అజయ్ కుటుంబ సభ్యులకు కొత్వాల్ గూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గంధం రవీందర్ ముదిరాజ్ తో పాటు శంషాబాద్ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకటాపురం పూర్ణచంద్ర ముదిరాజ్ ఇద్దరు కలిసి 10 వేల ఆర్థిక సాయం అందించారు. రోడ్డు ప్రమాదంలో అజయ్ దుర్మరణం చెందడం పట్ల వారు విచారం మొత్తం చేశారు. ఈ మేరకు అజయ్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# శంకర్‌పల్లిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్

- ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య మరియు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి.




శంకర్ పల్లి మే 14(నగర నిజం): మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శంకర్ మున్సిపల్ పరిధిలో "ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్" ను ఎమ్మెల్యే కాలే యాదయ్య మరియు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం మహిళలకు ఎంతో తోడ్పాటును అందిస్తుంది అని అన్నారు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా చూడడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి.మెప్మా బి.మల్లేశ్వరి , మునిసిపల్ కమీషనర్ ఎ.యోగేష్ , మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ , వైస్ చైర్మెన్ , మునిసిపల్ మేనేజర్ వి.అంజన్ కుమార్ , మునిసిపల్ ఎ.ఈ. సాయి కిరణ్ , మెప్మా ఎ.డి.ఎం.సి. ఉమేష్ , టి.ఎం.సి. జి.వినోద్ కుమార్ , వార్డు ఆఫీసుర్లు, మునిసిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పి. లు మరియు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రికి ప్రహారీ గోడ కష్టాలు

- ప్రహారీ గోడ లేక ఇబ్బందులు.
- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు.
- విలేకరులతో డా..రేవతి రెడ్డి.




శంకర్‌పల్లి, మే ,14(నగర నిజం) : శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో గల ప్రభుత్వ ఆసుపత్రికి రక్షణ కరువైంది. చుట్టూ ఉన్న ప్రహారీ గోడ ధ్వంసం అయ్యి చాలా రోజులు గడుస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు ఆస్పత్రి సిబ్బంది ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారుల్లో స్పందన లేదు అని డాక్టర్ రేవతి రెడ్డి అన్నారు. ప్రహారీ గోడ లేనందున ఆసుపత్రికి రక్షణ లేకుండా పోయింది అని ఆసుపత్రి ఆవరణలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు అని ఆమె అన్నారు. అరుణోదయ క్లబ్ ముందు ఉన్న ఖాళీ స్థలంలో కొంతమంది క్రికెట్ ఆడుతున్నారు అని దానివల్ల బంతి తగిలి ఆసుపత్రి పై ఏర్పాటు చేసిన సోలార్ పలకలు పగిలిపోతున్నాయి అని తెలిపారు. రాత్రి సమయంలో మహిళ నర్సులు ఉద్యోగం చేయాలంటే భయపడుతున్నారు అని ఆస్పత్రి ప్రహారీ గోడలను మూత్రశాలలుగా ఉపయోగిస్తున్నారని ప్రహారీ గోడ ఉంటే ఈ పరిస్థితి రాదు అని ఆమె అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రహారీ గోడ నిర్మించాలని అన్నారు.

# మలేషియాలో కరాటేలో ప్రతిభ కనబర్చిన స్పర్షిత

- స్పర్షితను అభినందిస్తున్న మండల ప్రజలు
- మాస్టర్ మహేష్ ,మాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన స్పర్షిత





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 14 నగర నిజం :మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ ఒకినావా గోజు ట్రైపా సిటీ 21 ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో ప్రతిభ కనపరచిన స్పర్షిత. వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం పులుమామిడి గ్రామానికి చెందిన స్పర్షిత కరాటే లో గోల్డ్ మెడల్ ,కుమిటీలో సిల్వర్ మెడల్ సాధించింది. గత 3,4 సంవత్సరాల నుండి చిట్టిగిద్ద గ్రామానికి చెందిన మాస్టర్ మహేష్ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా కరాటే లో శిక్షణ ఇస్తున్నాడు. ముఖ్యంగా అమ్మాయిలు సమాజంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎదుర్కొనుటకు కచ్చితంగా కరాటే నేర్చుకోవాలని శిక్షణ ఇస్తున్నాడు.ఇందులో భాగంగా గతంలో కూడా నవబ్ పేట్ మండలానికి చాలా మెడల్స్ తెప్పించాడు.అదేవిధంగా ఇప్పుడు కూడా పులిమామిడి గ్రామానికి చెందిన స్పర్షిత మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ తో పాటు సిల్వర్ మెడల్ కూడా సాధించడం జరిగింది.స్పర్షిత మాస్టర్ మహేష్ మరియు మాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకోవడం జరిగింది. మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో ప్రతిభ కనపర్చిన స్పర్షితను మండల గ్రామ ప్రజలు అభినందన వెల్లువలు కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ మహేష్ మాట్లాడుతూ స్పర్షితను స్ఫూర్తిగా తీసుకొని తల్లిదండ్రులు వారి పిల్లలకి శిక్షణ శిక్షణ ఇప్పించాలని వారిని వారు కాపాడుకోవడానికి కరాటే ఉపయోగపడుతుందని , అమ్మాయిల ఆత్మరక్షణ కొరకు శిక్షణ ఇస్తానని ఈ సందర్భంగా మాస్టర్ మహేష్ వివరించడం జరిగింది.

# అందగత్తెల రాకతో 1000 మంది పోలీసుల బందోబస్తు









- అందగత్తెల పర్యటనతో హంగామా
- ప్రజా సమస్యలు గాలికి
- అప్పుల రాష్ట్రంలో హంగామాలు ఆర్భాటాలు
- గాలి మోటార్లలో మంత్రుల పర్యటనలు
- ఇచ్చిన హామీలు ఎక్కడ రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలి
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్

వనపర్తి జిల్లా: నగర నిజం మే 15 రాష్ట్రంలో ఒకపక్క ఆర్థిక సంక్షోభం మరోపక్క నిలిచిపోయిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలు కటిక దారిద్రంతో జీవిస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలి రాష్ట్ర మంత్రులు గాలి మోటార్లలో తిరుగుతున్నారని మరోపక్క ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 72వ మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా హంగామా హార్భాటాలు చేస్తుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు సమయం గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా సంక్షేమ పథకానికి ఖర్చు చేయలేదని ఎక్కడ ఒక అభివృద్ధి పని చేపట్టలేదని అలాంటి ప్రభుత్వం ఇటీవల ఈ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా ఉందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం అప్పులో ఉన్నందున నేను ఏమి చేయలేను అంటూ చేతులెత్తి మాట్లాడడం అందరికి తెలిసిన విషయం అయినప్పటికీ 2025 మిస్ వరల్డ్ ప్రపంచ అందగత్తెలు ప్రపంచంలోనే 120 దేశాల నుంచి సుందరిమణులు తెలంగాణ రాష్ట్రంలో పర్యటిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం చేస్తున్న ఖర్చు ఏర్పాట్లు దాదాపు 1000 మంది పోలీసులతో బందోబస్తు ఈ తెలంగాణ సాంప్రదాయానికి విరుద్ధంగా ఉందని ఆయన ఆరోపించారు. సాంప్రదాయ భారత దేశంలో మహిళలను ఒక దేవతగా కేంద్ర ప్రభుత్వం భారతదేశ మహిళలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పిస్తూ కట్టుబొట్టు కలిగిన ఈ భారత దేశ మహిళలకు మిస్ వరల్డ్ ప్రపంచ అందగత్తెల పర్యటన అవమానాన్ని కలిగిచ్చే విధంగా ఉందని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపం మార్చిన ముఖ్యమంత్రి తెలంగాణ ఆడపడుచుల యొక్క గౌరవాని దెబ్బతీసే విధంగా ఈ మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఈ నెల 16న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని దాదాపు పురాతనమైన 750 సంవత్సరాలు చరిత్ర కలిగిన పిల్లలమర్రి కేంద్రాన్ని ప్రపంచ సుందరీమణులు దర్శించుకున్న సందర్భంగా ప్రభుత్వం చేస్తున్న ఆర్భాటం పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. భారతమాత గౌరవాన్ని ప్రతిష్టను అవమానపరిచే విధంగా ఆడవాళ్లను ఆట బొమ్మలుగా చిత్రీకరించేందుకు కొన్ని వేల రూపాయల కోట్లు ఖర్చుపెట్టి ఈ ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందని ఆయన అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి ఈ ప్రభుత్వం అనవసరమైన కార్యక్రమాల పేరుతోన రాష్ట్రాన్ని దివాలా తీయడానికి కుట్ర చేస్తుందని అన్నారు. రాష్ట్ర ఖజానాల్లో నిధులు లేనప్పుడు రాష్ట్ర మంత్రులు ఏ చిన్న ప్రభుత్వ కార్యక్రమం జరిగిన గాలి మోటార్లలో ఎందుకు పర్యటిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. హెలికాప్టర్ లేనిది రాష్ట్ర మంత్రులు బయటికి పర్యటించలేకపోతున్నారని ఈ రాష్ట్రంలో సంక్షేమాన్ని విస్మరించి సంక్షోభంలో నెట్టడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు ప్రజలకు ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రైతు రుణమాఫీ అందలేదని తొందరలోనే వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ఖరీఫ్ పంటకు సిద్ధమవుతున్నారని అలాంటి రైతులకు బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలు ఇప్పించే కార్యక్రమం చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్న సందర్భంగా రైతులు ఎంతో ఆశపడి వ్యవసాయానికి సిద్ధపడుతున్నారని అలాంటి రైతుల కోసం ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టకుండా ఇటీవల అకాల వర్షాలు ఈదురుగాలులతో నష్టపోయిన ప్రజలను రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఎక్కడ చూసినా వేసవికాలంలో తాగునీటి సమస్యతో విద్యుత్తు సమస్యతో ప్రజలు సతమతమవుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి ప్రభుత్వం టైంపాస్ పాలన కొనసాగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ రాష్ట్రంలో అవసరం అనుకుంటే ప్రభుత్వం ప్రజల సమస్యలు కూడా ఎందుకు అవసరం లేదని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అప్పుల రాష్ట్రం పేరు చెప్పి ఈ ప్రభుత్వం దొడ్డి దారిన దోపిడీ చేయడానికి కుట్ర చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యంగా తొందరలోనే వ్యవసాయ రంగం మరోపక్క విద్యారంగం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు వసతులు పుస్తకాలు. దుస్తులు. రైతులకు ఎరువులు. పంట రుణాలు. అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలి

- సమయపాలనా పాటిస్తూ క్రమశిక్షణ, నీతి నిజాయితితో విధులు నిర్వర్తించాలి
- జిల్లా పోలీసు సిబ్బందితో అవగాహనా నిర్వహించిన
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్






వనపర్తి జిల్లా: నగర నిజం: మే-14 వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలోని బుధవారం నాడు సమావేశ భవనంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ జిల్లాలో వివిధ పోలీస్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. విధుల్లో ఉన్న సమయంలో క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, విధులు గర్వంగా మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో నిర్వహించమన్నారు. క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని వివరించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. ఏదైనా పిర్యాదు వస్తే వారిని ఎక్కువసేపు వెయిట్ చేయించకుండా వారి బాధలను తెలుసుకొని వారి దగ్గర నుండి సమాచారం తీసుకుని వారి ఫోన్ నెంబర్ ని కూడా తీసుకొని ఎస్హె లేనియెడల వారిని తక్షణమే పంపాలని తెలిజేసారు. వచ్చిన ప్రతి పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడటం ద్వారా చిన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. పోలీస్టేషన్కు వచ్చే పిర్యాదుల ద్వారా ఇన్ఫర్మేషన్ సిస్టం ను డెవలప్ చేసుకోవాలని తెలియజేసారు.వనపర్తి పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ప్రతి మాటలోనూ ప్రతి పనిలోనూ ప్రతి అడుగులోను మన పోలీస్ సిబ్బంది చూపించాలని అన్నారుఅసాంఘిక , చట్ట వ్యతిరేక పనులు చేసే వారిపైన చట్ట పరమైన మరియు శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రజలతో మరియు గ్రామ పెద్దమనుసులతో దగ్గరయ్యి గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించాలని సూచించారు. పెట్రోలింగ్ రాత్రిపూట ఎక్కువగా చేస్తూ దొంగతనాలు జరుగకుండా చూడాలన్నారు. పాత నేరస్తులను యొక్క పనులపై ఒక కంట కనిపెడుతూ ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ చేపట్టి సోమవారం.వారి తల్లిదండ్రులకు మరియు వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మనం డిసిఆర్బి డి ఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు శ్రీనివాస్ మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన సినిమా స్క్రిప్ట్ పూజా కార్యక్రమం






నగర నిజం /యూసుఫ్ గూడ ప్రతినిధి: కళాత్రుష్ణ ఫిలిం ఇన్స్టిట్యూట్ సమర్పణలో ప్రేమ్ ఏన్ ప్రేమ్ ప్రొడక్షన్ బ్యానర్ లో నిర్మించబోతున్న నూతన చిత్ర పూజ కార్యక్రమం శ్రీ. పోచమ్మ తల్లి ఆలయం లో ఘనంగా జరిగింది. ప్రేమ్ కమల్ దర్శకత్వంలో యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్ర పూజ కార్యక్రమానికి ప్రముఖ నటుడు శ్రీ. తనికెళ్ళ భరణీ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి చిత్ర బృందానికి ఆశీసులు అందచేశారు. పవన్, ప్రేమ్ రంజన్, సుప్రియ, చిత్తరంజన్ ముఖ్య పాత్రలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఘన విజయం సాధించాలని, చిత్ర బృందానికి మరెన్ని మంచి అవకాశాలు రావాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నట్టు తనికెళ్ళ భరణి తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుండి మొదటి షెడ్యూల్ ప్రారంభిస్తున్నట్టు చిత్ర బృందం మీడియా కు తెలిపింది. త్వరలోనే చిత్ర టైటిల్ ను ఓ ఈవెంట్ లో ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు. ఈ చిత్రం లో పవన్, ప్రేమ్ రంజన్, సుప్రియ, చిత్తరంజన్, అలేఖ్య, రవి తేజ, వెంకట్, పురుషోత్తం, సత్యనారాయణ, బ్రహ్మానందం, సంజీవ్ కర్నాటి, జశ్వంత్, రవీంద్ర రెడ్డి, కవిత, హర్షిత, రాగ ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా : తేజ, ఎడిటర్ : ప్రేమ్ రంజన్, కో డైరెక్టర్: యోగి, అసోసియేట్ డైరెక్టర్: కిరణ్, అసిస్టెంట్ డైరెక్టర్: జయరాజ్, రాకేష్, ఆన్లైన్ ఎడిటర్స్: జెపి ఫణీంద్ర,లైన్ ప్రొడ్యూసర్: కమలరంజన్ రచనా దర్శకత్వం : ప్రేమ్ కమల్.





# ఇండ్లు ఉండి పైరవీలతో ఇందిరమ్మ ఇండ్లు పొందిన వారిని మున్సిపల్ కమిషనర్ గుర్తించి తొలగించాలి



చౌటుప్పల్ మే 14 (నగర నిజం) : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలను ఇచ్చి, ఆ ఇచ్చినటువంటి హామీలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన కింద చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డులలో వార్డుల వారీగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఒక్కొక్క వార్డుల్లో సుమారుగా 200 దరఖాస్తులు ప్రజలు ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకున్నారు ఇప్పుడు ప్రజలు పెట్టిన దరఖాస్తులను స్వీకరించకుండా కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన వాళ్ళను లబ్ధిదారులుగా ప్రకటించినట్లుగా మాకు తెలిసినది కావున చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చి నిజమైన లబ్ధిదారులని ఎంపిక చేసి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించవలసిందిగా భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ డిమాండ్ చేస్తా ఉంది. లేనిపక్షంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకుని మలేష్ యాదవ్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ, ముత్యాల భూపాల్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్, వనం ధనంజయ, కడారి ఐలయ్య యాదవ్, అమృతం దశరథ, ఉడుగు శ్రీశైలం గౌడ్ ,కంచర్ల వెంకట్ రెడ్డి, వరగండి భాను ప్రకాష్, వంగాల రమాకాంత్, వనం హరికృష్ణ, పస్తం వెంకటేశం, అప్పం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# యూకో బ్యాంక్‌కు కొత్త మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టినా సౌమిత్.



**మొయినాబాద్, 14 (నగర నిజం): యూకో బ్యాంక్ నూతన మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన సౌమిత్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి షల్వాతో సన్మానించిన కాంగ్రెస్ వికలాంగ రాష్ట్ర కార్యదర్శి వి. నర్సింహ చారి, జ్ఞానేశ్వర్ గౌడ్ జరిగింది.**

# ముస్లిం వెల్ఫేర్ స్కిల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అకడమిక్ ఎక్సలెన్స్ 2025 అవార్డ్స్

- ప్రధాన కార్యదర్శి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ యూనస్, అబ్దుల్ ఖయ్యూమ్ అథర్
- ముస్లిం వెల్ఫేర్ స్కిల్ డెవలప్మెంట్ సొసైటీ తాండూరు








నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 14:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని ముస్లిం వెల్ఫేర్ స్కిల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 2025-ఎస్ఎస్సి పరీక్షలతో పాటు ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరాల్లో మెరిటోరియస్ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది.విద్యాపరంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దాదాపు 90 మంది విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,వారి తల్లిదండ్రుల నుండి హృదయపూర్వక ఉపన్యాసాలు ప్రసంగించారు. వారి ఆలోచనలు, కృతజ్ఞతలను పంచుకున్నారు.ఈ కార్యక్రమం భావోద్వేగ మరియు ప్రేరణాత్మకంగా మార్చారు.ముస్లిం వెల్ఫేర్ స్కిల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2025 విద్యా విజయోత్సవ వేడుకలను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రముఖులు, అతిథులు, శ్రేయోభిలాషులందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి శ్రీ వినోద్ ఖన్నా ( ఆర్ ఎల్ సి వికారాబాద్ జిల్లా (టీఎంఆర్ఇఐ ఎస్), అబ్దుల్ రవూఫ్, ఫరూక్ సాహిల్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అడ్వైజరీ బోర్డ్ వైస్ చీఫ్, ఎమ్.బాబర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, మోవానా, అబ్దుల్లా అజార్ అల్మాస్ టీహెచ్ కళాశాల), ప్రశాంత్, మౌలానా షకీల్ ఉమ్రీ (నేషనల్ హై స్కూల్), మేడమ్ ప్రిన్సిపాల్ (ఆల్మాస్ స్కూల్)సహా పలువురు ప్రముఖ అతిథులు హాజరయ్యారు.

# అక్రమ నిర్మాణానికి ముచ్చటగా మూడు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న పంచాయతీ కార్యదర్శులు

- శ్రీజ సీడ్స్ పై ఇంతటి మమకారం ఎందుకో అధికారులకు
- తూతూమంత్రంగా స్పెషల్ ఆఫీసర్ల పాలన
- మేడ్చల్ మండలంలో చర్చనీయాంశంగా మారిన నోటీసుల వ్యవహారం



మేడ్చల్ మే 14 ( నగర నిజం) నూతన్ కల్ గ్రామంలో రోజురోజుకు అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. పంచాయతీ అధికారులు మాత్రం సదరు అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీచేసి చేతులు దులుపుకుంటున్నారు. తర్వాత మళ్లీ యధావిధిగా నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. గత సంవత్సరం కాలం పాటుగా స్పెషల్ ఆఫీసర్ల పాలన అమల్లోకి వచ్చినా.. నూతన్ కల్ లో మాత్రం అక్రమ నిర్మాణాలు ఆగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం సెక్షన్ 113, 114 కింద జారీచేసిన అక్రమ నిర్మాణ నోటీసులు అభాసుపాలవుతున్నాయి. పంచాయతీ సిబ్బంది అక్రమ నిర్మాణాలు జరిగే చోటుకి వెళ్లి.. అక్రమంగా నిర్మిస్తున్న శ్రీజ సీడ్స్ కంపెనీకి నోటీసులు ఇచ్చారు. వారు వెళ్లగానే యజమానులు నోటీసులను పక్కన పడేసి నిర్మాణాలను కొనసాగించారు. రెండేళ్ల నుంచి నూతన్ కల్ గ్రామంలో ఎన్నో అక్రమ నిర్మాణాలకు, కేరాఫ్ అడ్రస్ గా మారింది నోటీసులు ఇచ్చినా ఫలితం శూన్యమని చెబుతున్నారు. దీన్ని బట్టిచూస్తే నూతన్ కల్ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ల పాలన తూతూమంత్రంగా జరుగుతుందని తెలుస్తున్నది. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**• ఎలాంటి అనుమతులు లేకుండానే శ్రీజా సీడ్స్ కు టాక్స్ వేసే ప్రయత్నం**

ఇలాంటి అనుమతులు లేని శ్రీజ సీడ్స్ కి ముచ్చటగా మూడు నోటీసులు ఇచ్చి టాక్స్ ఏరకంగా వేస్తారు ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టడం అంటే ఇది కాదా సదరు నిర్మాణదారులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు విఫలమయ్యారు మరి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోకుండా టాక్సు వేయడమేంటని పలువురు ముక్కున వేలు వేసుకుంటున్నారు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ సునీత సదర్ కంపెనీ పై చర్యలుఅని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు

# మైనారిటీల సంతుష్టీకరణ కోసం హిందూ దేవాలయాలపై వివక్ష

- కాంగ్రెస్ ప్రభుత్వానికి భాగ్యలక్ష్మి అమ్మవారు కనబడలేదు!”
- ఓవైసీ, మజ్లిస్ కు భయపడే సుందరీమణులను అమ్మవారి దేవాలయానికి తీసుకెళ్లలేదు.
- బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ తీవ్ర ఆగ్రహం




హైద్రాబాద్ మే 14 (నగరనిజం న్యూస్ ):మిస్ వరల్డ్ పోటీ సందర్భంగా 109 దేశాల నుంచి హైదరాబాద్ కు వచ్చిన సుందరీమణులను చార్మినార్, లాడ్ బజార్, ఫలక్‌నుమా ప్యాలెస్‌లకు తీసుకెళ్లిన ప్రభుత్వం, అదే చార్మినార్ ప్రాంగణంలో ఉన్న భాగ్యలక్ష్మి దేవాలయాన్ని మాత్రం చూపించకపోవడం పట్ల బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తారు.బుధవారం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూఓవైసీ, మజ్లిస్ పార్టీకి భయపడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విదేశీ అతిథులను, సుందరీమణులను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లేందుకు ధైర్యం చేయలేకపోయారని ఎస్. కుమార్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హిందూ సంస్కృతి, ఆలయాల పట్ల ఉన్న చులకనభావం మరోసారి స్పష్టమైందన్నారు. గతంలో భాగ్యలక్ష్మి అమ్మవారిని స్వయంగా దర్శించుకుని ఆలయ విశిష్టతను కొనియాడిన రేవంత్ రెడ్డి, అంతేకాదు.. ఇతర పార్టీల నాయకులకు చాలెంజ్ విసిరిన ముఖ్యమంత్రి.. ఇప్పుడు మాత్రం ఆ ఆలయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే అందుకు నిదర్శనమన్నారు. అందమైన చారిత్రక కట్టడాలుగా చెబుతూ నిజాం పాలనపై ప్రశంసలు గుప్పించిన ప్రభుత్వం, నిజమైన చారిత్రక ప్రాధాన్యత కలిగిన భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని ఎందుకు దర్శించుకోలేదని ప్రశ్నించారు. కేవలం ఒక వర్గం ఓట్ల కోసం 80 శాతం హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని ఎస్.కుమార్ మండిపడ్డారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ పార్టీతో ఉన్న మైత్రితో, ఓవైసీ పట్ల ప్రేమను చూపిస్తూ తీసుకుంటున్న నిర్ణయాలే దీనికి కారణమన్నారు. మరోవైపు అమ్మవారికి ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం వస్తుందనే కారణంతో కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు ఇలా వ్యవహరించారని ఆరోపించారు.హిందూ దేవాలయాల పట్ల అసలు చిత్తశుద్ధి ఉంటే, మిస్ వరల్డ్ సుందరీమణులకు భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని చూపించి ఉండాల్సిందన్నారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం మిస్ వరల్డ్ పోటీల ద్వారా తెలంగాణకు ఆదాయం వస్తుందని చెప్పడం కూడా గతంలో పెట్టుబడుల పేరుతో చెప్పిన తప్పుడు హామీలాంటి గజిబిజి మాటలేనన్నారు.గతంలో అదే కాంగ్రెస్ నేతలు ఇతర ఈవెంట్లపై విమర్శలు చేసిన విషయం మరచి, ఇప్పుడు అందాల పోటీలను మెచ్చుకుంటూ రాష్ట్ర ఖజానాకు డబ్బులు వస్తాయంటూ సమర్థించడం ద్వంద్వ వైఖరిని సూచిస్తున్నదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనారిటీ ఓట్ల కోసం, హిందూ దేవాలయాలను నిర్లక్ష్యం చేయడం వంటి కుట్రలతో నిర్ణయాలు తీసుకుంటూ కాంగ్రెస్ పార్టీ హిందువులను మరింత విభజించే ప్రయత్నం చేస్తోందని కుమార్ విమర్శించారు.

# ప్రభుత్వ పథకాలే వృద్ధులకు ఊతకర్ర

- సర్కారుకు గుట్టమండల టాస్కా విజ్ఞప్తి
- జంగంపల్లి, రాళ్ళజనగాం లలో ఫ్లెక్సీ పోస్టర్ల ఆవిష్కరణ
- వృద్ధులను ఆదుకోవాలని ముదుంబై జయమోహనా చార్య, పులుగం చక్రపాణి విజ్ఞప్తి






యాదగిరిగుట్ట, మే 14(నగరనిజం న్యూస్) : కుటుంబ సభ్యుల తోపాటు ప్రభుత్వ పథకాలు తోడైతే వృద్ధులకు ముసలితనం భారంగా మారబోదని , అన్ని విధాలుగా వయోజనులను ఆదుకోవాలని యాదగిరిగుట్ట మండల టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) అధ్యక్షుడు ముదుంబై జయమోహనా చార్య, ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి పభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని జంగంపల్లి, రాళ్లజనగాం గ్రామాల్లో డాక్టర్ రాగి సహదేవ్, నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్, చంద్రయ్య గౌడ్, వెలిశాల బ్రహ్మచారిలతో కూడిన టాస్కా బృందం చట్టం పై వృద్ధుల్లో అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్సుల్లో, రైళ్లలో వృద్ధులకు చార్జీలో రాయితీ ఇవ్వాలని, ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించాలని, యాదగిరిగుట్ట లో 150 పడకల ఉచిత వృద్ధాశ్రమం నిర్మించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జంగంపల్లి లో పసుపునూరి జగన్నాథం, అందెల శ్రీరాములు, మాటూరి నర్సింహులు, ఆకుల పుష్మమ్మ, అందెల గురువమ్మ, పెంటమ్మ, గుండ్ల మల్లారెడ్డి, అరిగే యాదగిరి, మాటూరి రాములమ్మ, నాయిని వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు. రాళ్లజనగాం లో టి రవీందర్ రెడ్డి, జిల్లా యుగాలు, జిల్లా జగన్నాథం, తుమ్మల బిక్షపతి, తుమ్మల మల్లేశం, దూసరి గణేష్, వెంకటేష్, టి వెంకయ్య, తుమ్మల నర్సింహులు, దూసరి సత్తయ్య, రాములు, తుమ్మల సత్యనారాయణ, దూసరి పెద్ద వెంకటయ్య, పద్మారెడ్డి, చంద్రకళ, పుష్మమ్మ, బాలమని, స్వామి, భారతమ్మ, కన్నేబోయిన రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీల నడుమ డీల్ కుదిరింది.. నాయకుల నడుమరాజీ జరిగింది

- సోనియమ్మ మాట నిలబెట్టుకుంది..
- కాలం చెల్లిన కమ్యూనిజానికి ఈ దేశంలో స్థానం లేదు
- దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ 'తిరంగా యాత్ర'లో భాగస్వాములు కావాలి
- బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్



హైదరాబాద్ మే 14 (దక్షిణాది న్యూస్ ) పార్టీల నడుమ డీల్ కుదిరింది.. నాయకుల నడుమరాజీ జరిగింది..సోనియమ్మ మాట నిలబెట్టుకుందని,బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. బుదవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పుడు కేసీఆర్ మాట నిలబెట్టుకోవడానికి బీఆర్ఎస్ – కాంగ్రెస్ విలీనం తప్పదన్నదే స్పష్టమవుతోందన్నారు. ఇది జూన్ 2 తర్వాత జరుగుతుందా, లేక డిసెంబర్ 9 తర్వాతనా అన్నదే ప్రశ్న..!బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు ఇటీవల చేసిన "కేటీఆర్ నేతృత్వంలో పనిచేస్తున్నాను" వ్యాఖ్యపై స్పందిస్తూ, గత పదేళ్ల పాలనంతా కేసీఆర్ ఆధ్వర్యంలో సాగిందనేది స్పష్టంగా ఉండగా, ఇప్పుడు అకస్మాత్తుగా ఈ ప్రకటన ఎందుకు వచ్చిందన్నది సమాజం ఎదురుచూస్తున్న అంశమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ పేర్కొన్నారు. ఒకవైపు రాజీ జరిగింది. సోనియమ్మ మాట నిలబెట్టుకుంది. ఇక మిగిలింది విలీనమే తరువాయి. అక్కడ నుంచి ఏం చేయాలనేటువంటి వ్యవహారంలో భాగంగానే డీల్ కుదిరిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జూన్ 2 లేదా డిసెంబర్ 9 తర్వాత బీఆర్ఎస్ – కాంగ్రెస్ పార్టీల విలీన ప్రక్రియ తథ్యమని పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి మార్పు కూడా జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కవిత కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ న్యాయవాదిని రాజ్యసభకు పంపడం, రెండు పార్టీల మధ్య అంతర్గత ఒప్పందాన్ని స్పష్టంగా చూపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత క్రమంలోనే వివిధ కేసుల్లో విచారణ కమిటీలు మందకొడిగా ఎలా సాగుతున్నాయో ప్రజలందరు చూశారు.బీఆర్ఎస్ పాలనలోనూ, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనూ సంక్షేమ పథకాలు సామాన్యులకు చేరకపోవడం బాధాకరమని విమర్శించారు. గ్రామ సభల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక జరగకపోవడం వల్ల పథకాలు లక్ష్యాన్ని అందుకోవడం లేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో రాజకీయ నేపథ్యం లేనివారిని, పేదలను, దివ్యాంగులను ఉపేక్షించడం దురదృష్టకరమని తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వంలోనూ పథకాల అమలుపై న్యాయ విచారణ జరగాలని బిజెపి డిమాండ్ చేస్తుందని తెలిపారు. మరోవైపు చూస్తే.. అప్పటి పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో... ఇప్పటి 15 మాసాల కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాల అమలు ఏ గ్రామపంచాయతీలో లేదా నగరంలో లేదా జిల్లాలో ... గ్రామ సభల యొక్క ఆధారంగా ఎంపిక జరగడం లేదు.దీంతో చిట్టచివరి పేదవాడికి, నిజమైన అర్హులకి, బీదలకు ప్రభుత్వ పథకాల ఫలాలు చెందకుండా, చేరకుండా.. వీరి రాజకీయ నిర్ణయాల వల్ల అప్పుడు వాళ్లకు (బీఆర్ఎస్) చెందినవాళ్లకు.. ఇప్పుడు వీళ్లకు (కాంగ్రెస్) చెందినవాళ్లకే దక్కుతున్నాయి.గత బీఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఖచ్చితంగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక విషయంలో ముమ్మాటికీ న్యాయ విచారణ జరిగితీరాలి.ప్రతి సంక్షేమ పథకం రూపకల్పన, నిర్మాణంలో .. కేంద్ర నిధులు, రాష్ట్ర నిధులు ఉంటాయి. కాబట్టి విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఆపరేషన్ సిందూర్ విజయవంతమైంది. భారత్ అనుకున్న లక్ష్యాలను అతితక్కువ కాలంలో సాధించడంతో పాటు ప్రపంచ దేశాల్లో పాకిస్థాన్ ను మరోసారి ఏకాకిని చేసిన చరిత్ర భారత ప్రధాని నరేంద్ర మోదీ గారిది.దాంతో పాటు ఈ ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, తూటాకు మిస్సైల్ తో ధీటుగా సమాధానం చెబుతామని పాకిస్థాన్ ను హెచ్చరించారు.ప్రపంచ దేశాలు భారత్ కు బాసటగా నిలుస్తుంటే.. భారతదేశంలోని కమ్యూనిస్టు పార్టీలు మాత్రం మొక్కుబడిగా మొట్టికాయలు కొట్టినట్లుగా ఉగ్రవాదాన్ని తప్పుబట్టారే గాని, ఒక్కసారి కమ్యూనిస్టుల సమావేశాలు, కౌన్సిల్ సమావేశాల్లో కూడా ఉగ్రవాదాన్ని అణచివేయాలని, ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ ప్రేరేపిస్తున్న దేశాల పట్ల కఠినంగా వ్యవహరించాలని తీర్మానం చేసినపాపాన పోలేదు.మొదటినుంచి దౌత్య పరంగా బంధించాలని అడిగారు. పెహల్గామ్ ఉగ్రవాద ఘటన కారకులను అణచివేయాలని, మట్టుబెట్టాలని, శిక్షించాలని ఒక్క కమ్యూనిస్టు నాయకుడు మాట్లాడలేదు.త్రిపురలో కమ్యూనిస్టు పార్టీ తిక్క అణచివేసినా, కేరళలోఖతం చేసినా, బెంగాళ్ లో భాజా బజాయించినా.. దేశంలో కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని అనేక సందర్భాల్లో పౌరులు తీర్పునిచ్చినా ఇంకా వాళ్ల బుద్ధిమారడం లేదు.అంతర్జాతీయవాదమే తమ విధానం అనేలా రష్యాకి దాసోహమనడం, చైనాకి బాసటగా ఉండటం, వియత్నాం కోసం జెండా ఎత్తేటువంటి చర్యలు ఇప్పటికైనా కమ్యూనిస్టులు మానుకోవాలి.ఒక రాజకీయ పార్టీ.. తన పార్టీ విస్తరించాలని, తాను నాయకత్వం వహించాలని ప్రజల ముందుకు రావాలి. కాని కమ్యూనిస్టుల ఆలోచన అలా లేదు. కేవలం బిజెపి విమర్శించాలి, బిజెపిని ఓడగొట్టాలి అనేదానిపైనే కమ్యూనిస్టులు చర్చలు, తీర్మానాలు, నిర్ణయాలు చేసి మద్దతు కూడగట్టినా కమ్యూనిస్టు పార్టీలను బంగాళాఖాతంలో కలిపింది బిజెపినే.ఇప్పటికైనా అవాకులు, చెవాకులు మానుకోవాలని హెచ్చరిస్తున్నాం.అంతర్జాతీయ వాదాన్ని వీడి, ప్రధాన జాతీయ జీవన స్రవంతిలో కలవండి. ఉగ్రవాదాన్ని మట్టుబెట్టాలని తీర్మానించండి.ఓవైపు దేశమంతా ఉగ్రవాదాన్ని మట్టుబెట్టడం కోసం ముందడుగు వేయాలని కోరుతుంటే... సమాజంలో హత్యలే మార్గమని, హత్యల ద్వారానే సమసమాజం ఏర్పడుతుందని భావించే వ్యక్తుల కోసం ప్రతిరోజు మాట్లాడటం కమ్యూనిస్టులకు పరిపాటిగా మారింది.కాలం చెల్లిన కమ్యూనిజానికి ఈ దేశంలో స్థానం లేదు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని ప్రశంసిస్తూ, పాక్‌ను ప్రపంచ దేశాల ముందు ఒంటరిగా నిలబెట్టేలా భారత్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిందని అన్నారు. దేశ భద్రత విషయంలో కూడా కమ్యూనిస్టు పార్టీలు స్పష్టత లేకుండా, మౌనం పాటించడం, విదేశీ నినాదాల వెంట నడవడం తగదన్నారు. కమ్యూనిస్టుల కాలం గడిచిపోయిందని విమర్శించారు. కుల, మత, ప్రాంతీయవాదాలకు భిన్నంగా దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ 'తిరంగా యాత్ర'లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాబట్టి అటక్ నుంచి కటక్.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కుల, మత, ప్రాంతాల భేదాలను వీడి.. తిరంగా యాత్రను ఆహ్వానించి, పాల్గొనాలి.

# మాతృ ప్రేమ యొక్క గొప్పదనాన్ని అంతర్జాతీయ స్థాయిలో వెబ్సైట్ ద్వారా ప్రచారం

- ఫైనైట్ ఇన్ఫో సొల్యూషన్స్ చైర్మన్ నవీన్ పామిడి



తిరుపతి మే 14 (నగరనిజం న్యూస్ )మాజీ మంత్రి, మాజీ సిడబ్లుసి సభ్యురాలు లక్ష్మీ దేవమ్మ జ్ఞాపకార్ధం మాతృదేవోభవ సత్సంగ్, ఆదిలీల ఫౌండేషన్, సంఘమిత్ర అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు తిరుపతి లోని యూత్ హాస్టల్ లో ఘనంగా జరిగిన సందర్భంగా ప్రత్యేక ఆహ్వాని తులు గా విచ్చేసిన ఫైనైట్ ఇన్ఫో సొల్యూషన్స్ చైర్మన్ నవీన్ పామిడి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో మాతృప్రేమ యొక్క గొప్పతనాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లి ప్రజల్లో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంచాలని దానికి గాను ఫైనైట్ ఇన్ఫో సొల్యూషన్స్ ద్వారా అనే వెబ్సైట్ ని ఉచితం గా తయారుచేసి మాతృదేవోభవ సత్సంగ్ కి బహుకరిస్తున్నట్లు ప్రకటిస్తూ "వెబ్సైట్ ను ప్రారంభించారు. ముఖ్య అతిధులుగా విచ్చేసిన మాజీ యమ్.యల్. ఏ. సుగుణమ్మ యోగేష్ ప్రభు స్వామీజీ లక్ష్మీదేవి అవార్డ్ లను ఆదర్శ మాతృ మూర్తులకు ప్రధానం చేశారు మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపకుడు, అధ్యక్షులు కె. బి. శ్రీధర్ మాట్లాడుతూ మాతృ ప్రేమ తో సేవ నినాదంతో మాతృ ప్రేమ యొక్క గొప్పదనాన్ని విశ్వవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఆది లీల ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా దివ్యాంగురాలు అయినప్పటికీ సమాజానికి ఎంతో సేవ చేస్తున్న మాతృదేవోభవ సత్సంగ్ చీఫ్ జనరల్ సెక్రటరీ ఉదయలక్ష్మి గారిని ఘనంగా సత్కరించారు అమరావతి టీటీడీ మృదంగ ఆర్టిస్ట్ ఆధ్వర్యంలో, సామజిక వేత్త రమేష్, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ,సాయి సేవా సమాజ్ ప్రెసిడెంట్ సుధాకర్ గుప్తా , వికే ఫౌండేషన్ చైర్మన్ మణికంఠ మాతృదేవోభవ సత్సంగ్ జాతీయ కల్చరల్ సెక్రటరీ డాక్టర్. అంజనీదేవి. గోగిరెడ్డి , ఏపీ తెలంగాణ రాష్ట్రాల సెక్రెటరీ కనకదుర్గ అధికార ప్రతినిధి నవీన రాణి, తిరుపతి యువజన నాయకుడు మునిరెడ్డి, ఆఫీస్ ఇంచార్జ్ నందికొండల్ రావ్. సేవాద విభాగం జాతీయ కార్యదర్శి సామాజికవేత్త నాగేంద్ర, యువజన అధికార ప్రతినిధి సంజీవ్ తివారి తదితరులు పాల్గొన్నారు. ఎ ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థులచే జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను అందరూ హర్షించారు.

# రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సురేపల్లి నందని హరిత మినర్వా హెూటల్ లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మర్యాద పూర్వకంగా కలసీ పూల బోకెను అందజేత.



మెదక్ బ్యూరో/ నగర నిజం సిద్దిపేట 14 మే 2025బుదవారం సాయంత్రం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సురేపల్లి నంద గారిని హరిత మినర్వా హెూటల్ లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మర్యాద పూర్వకంగా కలసీ పూల బోకెను అందజేశారు. న్యాయమూర్తి కుటుంబ సమేతంగా కాళేశ్వరం వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో తేనీటి విందు సేవించి కాసేపు విశ్రాంతి కొరకు హరిత మినర్వా హెూటల్ కి విచ్చేశారు. అనంతరం జిల్లాలో న్యాయ సంబంధమైన విషయాల గురించి కాసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జూనియర్ సివిల్ జడ్జి తరణి, ఆర్డీఓ సదానందం, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, న్యాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆసక్తి ఆలోచనలకు అనుగుణంగా వారు ఎన్నుకున్న రంగంలో విద్యను అభ్యసించాలి

- జీవన ప్రగతిని తల్లితండ్రులు ప్రోత్సహించాలి ఎంపీ మాధవనేని రఘునందన్ రావు
- విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టి వారిలో స్ఫూర్తి నింపేందుకే ప్రతిభా పురస్కారాలు కలెక్టర్



మెదక్ బ్యూరో /నగర నిజం: 14,మే-2025ఉపాధ్యాయుల నాణ్యమైన గుణాత్మక విద్య విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు.మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ,మెదక్ నియోజకవర్గ , ఎం.పీ మాధవనేని రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, అకడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, - 2025లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రతిభా పురస్కారాల సన్మాన సభలికార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్ఎస్సీ - 2025 పది ఫలితాల్లో రాష్ట్రంలోనే మెదక్ జిల్లా 12 స్థానంలో నిలవటం ఎంతో గర్వకారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.జిల్లాలోని (82) పాఠశాలలు వంద శాతం ఉత్తమ ఫలితాలు సాధించి, జిల్లాను అగ్రభాగాన నిలబెట్టారని వివరించారు.550 మార్కులు పైన ఫలితాలు సాధించిన (196) విద్యార్థులు ఉన్నారని తెలిపారు.విద్యాశాఖ పక్షాన 570 పైన మార్కులు సాధించిన (17) మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారని తెలిపారు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, మండలాల నోడల్ అధికారులు విద్యార్థినీ విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహించి, వారు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేసి, కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఉన్నత విద్యలో విద్యార్థినీ విద్యార్థులు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అదే విధంగా తల్లిదండ్రులు విద్యార్థినులను ఉన్నత చదువులు చదివించాలని కోరారు.ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి పర్యవేక్షణలో పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను జిల్లా యంత్రాంగం తరపున ఎంతగానో అభినందించారు. జిల్లా విద్యాశాఖను విద్యార్థినీ విద్యార్థుల ఆలోచనలకు అభిరుచులకు అనుగుణంగా ఎంచుకున్న రంగాన్ని ప్రోత్సహిస్తూ వారి జీవన ప్రగతిపై ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలన్నారు. చదువు అనేది విజ్ఞతను విజ్ఞానాన్ని ఇస్తుందని పిల్లలను ఎస్ఎస్సిలో సరిగా మార్కులు రాలేదని అవమాన పరిచే విధంగా తల్లిదండ్రులు మాట్లాడకూడదని పిల్లల మానసిక సంఘర్షణకు లోను కాకుండా చూసుకోవాలన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థినీ విద్యార్థులను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యేవిధంగా జిల్లా కలెక్టర్ గారు తీసుకుంటున్న చొరవ క్షేత్రస్థాయిలో సత్ఫలితాలనుస్తాయని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో నూరు శాతం ఫలితాలు లక్ష్యంగా మెతుకు సీమ జిల్లా కీర్తిని విద్యారంగంలో చాటి చెప్పాలని ఈ సందర్భంగా ఎంపీ అభివర్ణించారు.పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన (196) మంది విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులతో అలాగే (82 ) మంది పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్, ప్రత్యేక అధికారులను ప్రశంసాపత్రాలు అందించారు.ఈ సమావేశంలో అన్ని మండలాల ఎంఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, సంబంధిత సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన స్పోర్ట్స్ జెర్సీ పంపిని కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి.





మెదక్ బ్యూరో/నగర నిజం: ఇందిరా గాంధీ స్టేడియం లో నిర్వహించిన స్పోర్ట్స్ జెర్సీ పంపిని కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ హాజరుయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ తెలంగాణ ఫూట్ బాల్ వుమెన్స్ లీగ్ కు సెలెక్ట్ అయ్యి నిజామాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తున్నా విద్యార్థులకు అభినంధనలు తెలియజేశారు. రాష్ట్రా స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్యాంప్ కు సెలెక్ట్ కావాలని అన్నారు. స్పోర్ట్స్ ఆడడం వలన మంచి క్రమశిక్షణ కలిగి ఉంటారని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని అన్నారు. చాలా మంది విద్యార్థులు చదువును మధ్యలో ఆపేసి చెడు అలువాట్లకు బానిసలవుతునరాని అన్నారు. కొంత మంధి ఉన్నత చదువులు చదివిన కూడా గ్రామలో కలిగా ఉండి సులభమైన మార్గంలో డబ్బును సంపాధించాలన్న ఆశతో బెట్టింగ్ మరియు ఆన్లైన్ గేమ్స్ కు అలవాటు పడి ప్రాణాలమీదకు తెచ్చుకుంటునారని అన్నారు. యువతను మరియు విద్యార్థులను ఎక్కువ మందిని స్పోర్ట్స్ ను ఆడేవిదంగా చొరవ చూపించాలని అన్నారు. తరవాత విద్యార్థులతో కలసి ఫూట్ బాల్ ఆడి, జెర్సీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ దేవేందర్ రెడ్డి గారు మరియు మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ శ నాగరాజు పిడి నాగరాజు మరియు కోచ్ లు విద్యార్థులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బిల్డింగ్, స్టాఫ్, ఉద్యోగులు లేక విద్యార్థుల అవస్థలు..

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల అధ్యక్షులు ఈడిగి సంజయ్ గౌడ్



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 14:వికారాబాద్ జిల్లాలో నూతనంగ నాలుగు ప్రభుత్వ కళాశాలు అనగా గత సంవత్సరం2024 -25 లో బొమ్మరాస్పేట్, దౌల్తాబాద్, హకీంపేట్ లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బిల్డింగ్స్, స్టాఫ్ మరియు గెస్ట్ లెక్చర్లను తీసుకోవాలని ప్రభుత్వం ఆర్డర్స్ జారీ చేసింది. కానీ బషీరాబాద్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వివక్షతను చూపించడం జరిగిందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల అధ్యక్షులు ఈడిగి సంజయ్ గౌడ్ అన్నారు. బషీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఇంతవరకు బిల్డింగ్, స్టాఫ్ మరియు గెస్ట్ లెక్చర్లను కేటాయించలేదు. ఈ కళాశాల కూడా గత సంవత్సరమే ప్రారంభించడం జరిగింది. ఈ కళాశాలలో స్టాఫ్ లేక తాండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నరసింహారెడ్డి చొరవతో విద్యార్థులకు బోధన చెప్పించడం జరుగుతుంది.దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆలోచించి బషీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు లెక్చరర్లను గెస్ట్, రెగ్యులర్ ఉద్యోగులను నియమించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు, విద్యావంతులు, ప్రజాసంఘాలు కోరుచున్నాయి.

## రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

- దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి రుణాలు అందించాలి
- తుర్కయంజాల్ సహకార సంఘం డైరెక్టర్ స్వప్న శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం, మే 14 ( నగరనిజం ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులను సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కొండ్రు స్వప్న శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... సిబిల్ స్కోర్ నిబంధన వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5 లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించిందని, దరఖాస్తులు స్వీకరణ పూర్తి అయిన తర్వాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టడమే అవుతుందని విమర్శించారు. కనీసం 10 లక్షల వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది నిరుద్యోగులకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు వచ్చే అవకాశం లేదని అన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం రాజీవ యువ వికాసానికి షరతులు విధించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తక్షణమే రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధనను తొలగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రుణాలు మంజూరు చేసి నిరుద్యోగులకు అండగా నిలవాలని వారు కోరారు.

## నోవా దంత వైద్యశాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- లక్ష్మారెడ్డి పాలెంలో నోవా దంత వైద్యశాల ప్రారంభం





ఇబ్రహీంపట్నం, మే 14 (నగరనిజం) : నోవా దంత వైద్యశాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం యూటీఎఫ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నోవా దంత వైద్యశాలను బుధవారం నోవా దంత వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ ఎర్వ సుష్మారెడ్డి, క్లినిక్ ఎండీ పాధురి క్రాంతి కుమార్ రెడ్డి, తదితరులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... నోవా దంత వైద్యశాల ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని కోరారు. అత్యాధునిక, ఆధునిక పరికరాలతో నోవా దంత వైద్యశాల ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో సేవలను అందించాలని కోరారు. నోవా దంత వైద్యశాలను ఈ ప్రాంతంలో నెలకొల్పడం అభినందనీయమన్నారు. ప్రజలంతా నోవా దంత వైద్యశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నోవా దంత వైద్యశాల నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం నోవా దంత వైద్యశాల నిర్వాహకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి, నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి, దండెం రాజశేఖర్ రెడ్డి, నారాయణ రెడ్డి, సిద్దెంకి కృష్ణారెడ్డి, గంట లక్ష్మారెడ్డి, గంట శ్రీనివాస్ రెడ్డి, లిక్కిడి కృష్ణారెడ్డి, అయ్యప్ప రెడ్డి, ధరణి అపార్ట్ మెంట్ కాలనీ వాసులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## 'లక్ష్మీకాంత్ నాయక్‌కు ఘన సత్కారం '



ఇబ్రహీంపట్నం, మే 14 ( నగరనిజం) : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోగల జీవిత బీమా సంస్థ సాటిలైట్ కార్యనిర్మాణాధికారి లక్ష్మీకాంత్ నాయక్ బుధవారం హైదరాబాద్ దిల్సుఖ్నగర్ బ్రాంచ్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కార్యాలయం ఏవో సత్యశ్రీ, అభివృద్ధి అధికారులు ఆదిత్య, ప్రకాష్, గౌతమ్ జీవిత బీమా సలహాదారులు ఆంజనేయులు, జంగయ్య, మురళీ, శ్రీనివాస్, సిబ్బంది దాఉద్, జయమ్మ, సుమయ్య, తదితరులు లక్ష్మీకాంత్ నాయక్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ నాయక్ మాట్లాడుతూ... విధి నిర్వహణలో ఇబ్రహీంపట్నంలో పనిచేసినప్పుడు ఎంతో సంతృప్తి నిచ్చిందన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజలు అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనిదని కొనియాడారు. ఇక్కడ ఏజెంట్లు కస్టమర్లు అందరూ సమన్వయంతో పని చేశారని పేర్కొన్నారు. ఇక్కడ ఎల్ఐసీ ఏజెంట్ల సంఖ్యను మరింతగా పెంచాలన్నారు. వ్యాపారం పెంచాలని అందరు శిక్షణ పొందాలని మెరుగైన వ్యాపారం కోసం నైపుణ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్యం ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నామని

- మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు : మైనంపల్లి రోహిత్ రావు





మెదక్ బ్యూరో/నగర నిజం:: 14,మే-2025బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఇంటర్మీడియట్ అధికారిని మాధవి, సంబంధిత కళాశాల ప్రిన్సిపల్స్, విద్యార్థినీ విద్యార్థులతో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యా బోధన జరుగుతుందని, కష్టపడి చదువుకుని ఈరోజు ఉన్నత స్థానంలో మంచి ఫలితాలు సాధించి ప్రతిభా పురస్కారాలు అందుకోవడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వం విద్యా వైద్యం ప్రధాన అజెండాగా ముందుకు పోతుందని, శాసనసభ్యులుగా గెలుపొందిన 14 నెలల్లో క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు పరిశీలించినప్పుడు బాలికలు మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బంది పడే వారిని అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు వసతిని కల్పించామని తెలిపారు. విద్యా శాఖలో సమూల మార్పులు చోటు చేసుకునే విధంగా రామాయంపేట లో 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాలలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసుకున్నామన్నారు, విద్య వైద్య రంగాలలో మౌలిక వసతులు కల్పించుకుంటూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మెదక్ లో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూషన్ సెంటర్స్ తీవ్ర సమస్యగా గుర్తించి ఇంటర్మీడియట్ వ్యాల్యూషన్ సెంటర్ మంజూరు చేయించిన ఘనత మాదేనని తెలిపారు. పిల్లలకు స్కాలర్షిప్ ఆగిపోయిందని గుర్తించి మూడు కోట్ల రూపాయల స్కాలర్షిప్ మంజూరు చేయించామని చెప్పారు. మెదక్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో ఉన్నత విద్య నాభ్యసించడానికి ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు ఈ ప్రతిభా పురస్కారాల సన్మాన కార్యక్రమం ఇది మీ ఒక్కరికే సన్మానం కాదని మీ కాలేజీల్లో చదువుకున్న ప్రతి ఒక్కరికి సన్మానం లాగా భావించాలని కలెక్టర్ అన్నారు. ఎంతోమంది తల్లిదండ్రులు అధిక ఫీజులు వెచ్చించి కార్పొరేట్ కళాశాలలో చేర్పిస్తారని, ఈరోజు ప్రైవేట్ కాలేజీలకు దీటుగా మన ప్రభుత్వ కళాశాలలు రూపుదిద్దుకొని ఉత్తమ ఫలితాలు సాధించుకోవడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ తర్వాత కూడా పై చదువుల్లో లెక్చరర్స్ గైడెన్స్ తో ప్రణాళిక బద్దంగా ముందుకు పోవాలన్నారు. అనంతరం ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించిన (200) మంది విద్యార్థినీ విద్యార్థులను, 50 కళాశాల ప్రిన్సిపాల్ ను మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సన్మానించుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## దారిదోపిడి కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్ రిమాండ్



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్ మూడు రోజుల క్రితం తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోలో వెళుతున్న మధ్యప్రదేశ్ చెందిన మనీష్ కుమార్ పై దాడి చేసి సెల్ఫోన్ మరియు నగదు ఎత్తుకెళ్లిన కేసులో మల్లేశం . మేడ్చల్, శ్రీకాంత్ బొల్లారం, మధు నేరేడ్మెట్.లను బుధవారం పట్టుకుని రిమాండ్ చేయడం జరిగింది అని జీ.శివానందమ్ఎస్సై తూప్రాన్ మీడియా ప్రకటలో తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి



ఇబ్రహీంపట్నం, మే 14 ( నగరనిజం ) : రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని కారు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఇబ్రహీంపట్నం మున్సిపల్ సీతారాంపేట్ గ్రామానికి చెందిన మద్దెల ఎట్టయ్య (70) తన స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో ప్రజ్ఞా కళాశాల దగ్గర రోడ్డు దాటుతుండగా ఆరుట్ల వైపు అతి వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి ఆ వృద్ధుడిని ఢీ కొట్టింది. దాంతో తీవ్రంగా గాయపడిన ఆయన రక్తపు గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వృద్ధుడు సొసైటీ గోదాంలో వాచ్ మెన్ గా విధులు నిర్వహించేవాడు. ఘటన స్థలానికి చేరుకుని పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జగదీష్ తెలిపారు.

## ఇండ్లు ఉండి పైరవీలతో ఇందిరమ్మ ఇండ్లు పొందిన వారిని మున్సిపల్ కమిషనర్ గుర్తించి తొలగించాలి

చౌటుప్పల్ మే 14 (నగర నిజం) : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కదారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలను ఇచ్చి, ఆ ఇచ్చినటువంటి హామీలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన కింద చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డులలో వార్డుల వారీగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఒక్కొక్క వార్డుల్లో సుమారుగా 200 దరఖాస్తులు ప్రజలు ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకున్నారు ఇప్పుడు ప్రజలు పెట్టిన దరఖాస్తులను స్వీకరించకుండా కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన వాళ్ళను లబ్ధిదారులుగా ప్రకటించినట్లుగా మాకు తెలిసినది కావున చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చి నిజమైన లబ్ధిదారులని ఎంపిక చేసి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించవలసిందిగా భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ డిమాండ్ చేస్తా ఉంది. లేనిపక్షంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకుని మలేష్ యాదవ్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ, ముత్యాల భూపాల్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్, వనం ధనంజయ, కదారి ఐలయ్య యాదవ్, అమృతం దశరథ, ఉడుగు శ్రీశైలం గౌడ్ ,కంచర్ల వెంకట్ రెడ్డి, వరగండి భాను ప్రకాష్, వంగాల రమాకాంత్, వనం హరికృష్ణ, పస్తం వెంకటేశం, అప్పం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సేవాభావంతో వైద్య సేవలు అందించాలి

- తక్కువ ఫీజులతో మెరుగైన వైద్యం అందించాలి
- శరవేగంగా మారుతున్న ' పట్నం ' రూపురేఖలు
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి
- మహెూనియా హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్
- మన్నెగూడలో మహెూనియా హాస్పిటల్ ప్రారంభం










ఇబ్రహీంపట్నం, మే 14 ( నగరనిజం ) : గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు సేవాభావంతో వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆస్పత్రులు వ్యాపార దృక్పథంతో కాకుండా మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని కోరారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడలో నూతనంగా నెలకొల్పిన మహెూనియా హాస్పిటల్ ను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, హాస్పిటల్ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మౌలిక వసతులు మెరుగుపడడంతో శరవేగంగా పట్నం నియోజకవర్గం రూపురేఖలు మారుతున్నాయని అన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో రోడ్లు, డ్రైనేజీ అన్ని సౌకర్యాలు బ్రహ్మాండంగా మెరుగుపడడంతో అనేక సంస్థలు పట్నం వైపు క్యూ కట్టాయని చెప్పారు. పేద ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించగలిగే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ఈ ప్రాంతంలో నెలకొల్పడం అభినందనీయమన్నారు. ఆస్పత్రులు వ్యాపార దృక్పథంతో కాకుండా మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని కోరారు. స్థానికులకు యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ సేవా దృక్పథంతో పని చేయాలన్నారు. ఈ ప్రాంతంలో స్థాపించే ఆస్పత్రులు సేవా భావంతో వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్లు డాక్టర్ భాస్కర్, డాక్టర్ సువర్ణ లు మాట్లాడుతూ... హాస్పిటల్ లో 24 గంటలు అత్యవసర సేవలు, జనరల్ మెడిసిన్, ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో సేవలు అందించనున్నట్లు తెలిపారు. అధునాతన టెక్నాలజీ, అనుభవజ్ఞులైన వైద్యుల సహకారంతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తమ హాస్పిటల్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటు ధరలతో, విశ్వసనీయ సేవలతో మహెూనియా హాస్పిటల్ ప్రజల్లో విశ్వాసం పొందేలా పనిచేస్తుందని తెలిపారు. ప్రజల సహకారంతో ఈ ఆస్పత్రిని ఈ ప్రాంతంలో ప్రముఖ వైద్య సంస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని పేర్కొన్నారు. అతి తక్కువ ఫీజులతో, అత్యాధునిక పరికరాలతో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తామన్నారు. తమ ఆస్పటల్లో అన్ని వసతులతో కూడిన వైద్య పరికరాలు ఉన్నాయని తెలిపారు. తమ హాస్పిటల్ సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టరర్లు ఎమ్మెల్యేను, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, సామ భీంరెడ్డి, ధనరాజ్ గౌడ్, రాచర్ల వెంకటేశ్వర్లు, కోడూరి రమేష్, శ్రీనివాస్ నాయక్, ముత్యాల రాజశేఖర్ రావు, భాస్కరచారి, తదితరులు పాల్గొన్నారు.

# సాగులో నేల ఆరోగ్య సంరక్షణ





అబ్దుల్లాపుర్మెట్ ఇబ్రహీంపట్నం, మే 14 ( నగరనిజం ) : రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం లో భాగంగా కవాడిపల్లి గ్రామం, అబ్దుల్లాపుర్మెట్ మండల్, రంగా రెడ్డి జిల్లా రైతులకు వ్యవసాయం లో వివిధ అంశాలపైన అవగాహన కల్పించడం జరిగింది. డా జి శ్రీనివాస్, డైరెక్టర్, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ వారు ప్రస్తుత నేల ఆరోగ్య సంరక్షణ కొరకు సిఫారసు చేసిన మోతాదులో ఎరువులను, రసాయనాలను ఉపయోగించి, పచ్చి రొట్టె ఎరువులను వాడాలని తెలిపారు. అలాగే సాగునీటి ఆదా, పంట మార్పిడి యొక్క ఆవశ్యకత మరియు పర్యావరణ సంరక్షణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. పంటల్లో రసాయనాల యాజమాన్యం, పురుగు, తెగుళ్ల యాజమాన్యం, నేల సారం పెంచే విధానాలు, పంట మార్పిడి, పర్యావరణ సంరక్షణ గురించి డా. కె కవిత, ప్రధాన శాస్త్రవేత్త మరియు డా. ఎన్ జెమీమా శాస్త్రవేత్త, సస్యరక్షణ అవశేషాల విభాగము, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాయం, రాజేంద్రనగర్ వివరించడం జరిగింది.రైతులు ఈ కార్యక్రమం లో ఉత్సాహంగా పాల్గొని వారు సాగులో ఎదుర్కుంటున్న సమస్యలు, సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ పల్లవి, విస్తరణ శాస్త్రవేత్త, ఐ పల్లవి, మండల వ్యవసాయ అధికారి, రఘుపతి, వ్యవసాయవిస్తరణ అధికారి, బి రమేష్ పంచాయత్ కార్యదర్శి, మరియు కవాడిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

NN NEWS
నగర నిజం

# లక్ష్మారెడ్డి పాలెంలో నోవా డెంటల్ క్లినిక్ ప్రారంభం







పెద్ద అంబర్పేట్/ నగరనిజం: పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం జాతీయ రహదారి పై డీబీజే కాంప్లెక్స్ లోని ఏషియన్ పెయింట్స్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన నోవా డెంటల్ క్లినిక్ ను బుధవారం రోజున ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కంచర్ల సత్యనారాయణ రెడ్డి (చింటూ), కొత్తపల్లి జైపాల్రెడ్డి, నారాయణ రెడ్డి, దండెం రాజశేఖర్ రెడ్డి, క్రాంతి కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. వారు రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి క్లినిక్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన నోవా డెంటల్ క్లినిక్ ప్రారంభం అయినందుకు సంతోషంగా ఉందన్నారు. పెద్ద ఆసుపత్రులకు వెళ్లలేని నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో ఆధునిక పరికరాలతో కూడిన సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని తెలిపారు. ఈ క్రమంలో నిర్వాహకులను శుభాకాంక్షలు తెలియజేశారు.క్లినిక్ నిర్వాహకురాలు డాక్టర్ వై. సుష్మారెడ్డి ఎం.డి.ఎస్ మాట్లాడుతూ, ఈ క్లినిక్ లో జనరల్ డెంటిస్ట్రీతో పాటు పిల్లల డెంటల్ చికిత్సలు (పీడియాట్రిక్స్), నైట్ ట్రాక్స్ ఆక్సైడ్ సెడేషన్ వంటి అత్యాధునిక చికిత్సలు లభించనున్నాయని తెలిపారు. విశాలమైన భవనం, శుభ్రమైన వాతావరణంతో రోగులకు హాయిగా ఉండేలా వసతులు కల్పించామని పేర్కొన్నారు. 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉంటాయని, అత్యంత సరసమైన ధరల్లో చికిత్సలు కల్పించనున్నట్లు వివరించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వాణిజ్య రంగ ప్రతినిధులు, వైద్యులు, పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE